క్లుప్తంగా

వాకా కోటిరెడ్డికి వరికూటి ఘన నివాళి



కోటిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వరికూటి

టంగుటూరు: మండలంలోని ఎం.నిడమానూరులో వైఎస్సార్ సీపీ నాయకుడు వాకా బాలకృష్ణారెడ్డి తండ్రి కోటిరెడ్డి అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. గురువారం ఆయన దశదిన కర్మకు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

హనుమంతునిపాడు: అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించని కార్యకర్తలపై శాఖపరమైన చర్యలు తప్పవని ఐసీడీఎస్ వెలిగండ్ల ప్రాజెక్టు ఇన్ చార్జి సీడీపీఓ పి.సరోజిని అన్నారు. హనుమంతునిపాడు, కొండారెడ్డిపల్లి, కోటతిప్పళ్లలోని అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల రోలు, హాజరు, గర్భిణులు, బాలింతల రికార్డులు, పౌష్టికాహార నిర్వహణ రికార్డులు పరిశీలించారు. చిన్నారులతో పాటలు పాడించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు సమయపాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం గుడ్లు, పాలు, ఫీడింగ్ సక్రమంగా అందించాలన్నారు. చిన్నారులకు ఆటపాటతో కూడిన నాణ్యమైన విద్యా బోధన అందించాలన్నారు. చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలన్నారు. కేంద్రాలను సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైభవంగా పుష్పయాగం



కోదండరామాలయంలో ఉత్సవమూర్తులకు పుష్పాభిషేకం

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని కోదండరామస్వామి ఆలయంలో గురువారం కార్తీక మాస ఏకాదశి పర్వదినం సందర్భంగా పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పూల బుట్టలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య రామ, లక్ష్మణ, సీత, ఆంజనేయస్వాముల వారికి పూలతో అభిషేకం చేశారు. చాతుర్మాస హోమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

సదస్సును జయప్రదం చేయండి

కనిగిరి రూరల్: కందుకూరులో ఈనెల 27న జరిగే రాష్ట్రస్థాయి బీసీ సంక్షేమ సంఘం సదస్సును జయప్రదం చేయాలని సంఘ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే నాయబ్‌రసూల్, ఈర్ల విజయరామరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయబ్‌రసూల్, విజయరామరాజు మాట్లాడుతూ బీసీలకు సామాజికపరంగా అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు. కులగణన బాధ్యత కేంద్రం పరిధిలో ఉన్నా బీసీ గణనపై తప్పుడు నివేదికలు పంపారని కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు దద్దాల శ్రీనివాసులు, దేపూరి వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండయ్య, బారాయిమామ్, డి.చెంచులు, కె.పెద్దన్న, కె.ఓబులేసు, తిరుపాలు, గడ్డి నరసింహులు, పట్నం నరసింహులు, గురు ప్రసాద్, సారథి, వెంగయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

హనుమంతునిపాడు: మండల పరిధి హాజీపురం గ్రామ పంచాయతీ కంభం కనిగిరి హద్దారి హాజీపురం అడ్డరోడ్డు వద్ద ఏర్పాటు చేసిన అభయాంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్టా హోమాలు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు జలాశయ హోమాలు, విగ్రహ ప్రతిష్టా హోమాలు వేద మంత్రాల నడుమ నిర్వహించారు. ఈ హోమ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గ్రామస్తులు పాల్గొని పూజలు చేశారు.

రాష్ట్రంలో ప్రజారంజక పాలన



సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్మన్ గఫార్



కె.బిట్రగుంటలో సంక్షేమ లబ్ధి డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ

సింగరాయకొండ: మండలంలోని కలికవాయ గ్రామ సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం రూ.19.18 కోట్లు ఖర్చు చేసిందని సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం తెలిపారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద సంక్షేమ లబ్ధి పట్టికను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు పాల్గొన్నారు.

పొన్నలూరు: విప్పగుంట సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.25.29 కోట్లు ఖర్చు చేసిందని జెడ్పీటీసీ సభ్యుడు బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సంక్షేమ లబ్ధి పట్టికను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, దావులూరి మాల్యాద్రి, ముప్పా కోటేశ్వరరావు, నవులూరి ప్రసాద్, ఇడవలపాటి మాధవ, మచ్చ కృష్ణయ్య, బండారు మాధవ, పొన్నగంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బత్తిన మదన మనోహర్ తెలిపారు. కె.బిట్రగుంట సచివాలయ పరిధిలో రూ.32.13 కోట్లు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.జలజాక్షి, నోడల్ అధికారి ఎం.అంజలీదేవి, నాయకులు నల్లపురెడ్డి భాస్కరరెడ్డి, కాకి జయపాల్, సర్పంచి యాటగిరి నాగరాజ్యం, సచివాలయ కార్యదర్శి షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 9వ సచివాలయంలో గురువారం ×ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి । కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్ దేవకి సత్యావతిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణాలు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా, పార్టీలకతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ లబ్ధి చేకూర్చిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. ప్రజా సంరక్షణే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టారని కొనియాడారు. కౌన్సిలర్ శ్రీరామ సతీష్, యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, సీహెచ్ కిషోర్‌లు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును, జెండాను ఆవిష్కరించారు. కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు ఎస్‌కే ఖాజా మొహిద్దీన్, దేవకి రాజేష్, దాసరి మురళీ కృష్ణా, వలంటీర్లు, గృహ సారథులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: పేదల అభ్యున్నతికే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎంపీపీ గాయం సావిత్రి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. గురువారం కూటాగుండ్ల గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన దేశానికే ఆదర్శనీయమన్నారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 33 సంక్షేమ పథకాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాలం రామకృష్ణ, నోడల్ అధికారి, ఈఓపీఆర్డీ షరీఫ్, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, మాజీ సర్పంచ్ బైనబోయిన కాటంరాజు, కార్యదర్శి శ్రావణ సంధ్యా, గ్రామ పంచాయతీ కన్వీనర్ దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండల పరిధిలోని గుంటుపల్లి సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ అరుముళ్ల రవి, నాయకులు ఉగ్ర రెడ్డి, అరుముళ్ల అబ్బురం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తూర్పు కట్టకిందపల్లె సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ నీరుకట్టు వేణు అధ్యక్షతన నిర్వహించారు. సచివాలయంలో పథకాల లబ్ధి వివరాల బోర్డ్‌ను అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈఓఆర్డీ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, నీరుకట్టు హరిబాబు, శ్రీనివాసులు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్.జమీలా, గోవిందయ్య, మందిరెడ్డి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని పేదలు ఆర్థికంగా ఎదగాలని ఈఓపీఆర్డీ కె.సుందరరామయ్య అన్నారు. మండలంలోని కోవిలంపాడు సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సుగుణ, విజయలక్ష్మి, అమృత, నిఖితారాణి పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని చోడవరం గ్రామ సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ సెక్రటరీ మల్లికార్జున మాట్లాడుతూ.. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజలకు రూ.18.04 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు స్వర్ణ వెంకటనర్సు, గుంటుపల్లి వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, సచివాలయ పాల్గొన్నారు.

వెలిగండ్ల: ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులే కొండంత అండ అని సర్పంచ్ కటికల రిబ్కా అన్నారు. మండలంలోని గుడిపాటిపల్లి సచివాలయం పరిధిలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రిబ్కా మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రజలు సంక్షేమ పథకాలు అందుకుంటూ, అభివృద్ధిని పొందుతూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఈ సంతోషం ఇలాగే కొనసాగాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావల్సిందేనన్నారు. అనంతరం మానమ్మకం నువ్వే జగనన్న అనే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ఎంపీటీసీ సభ్యులు పాపాబత్తుని నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, కటికల వెంకటరత్నం, సైకం వెంకటేశ్వరరెడ్డి, టి. నాని, యెలికె నారాయణ, పాల్గొన్నారు.

ఉలవపాడు: పేదలకు అండగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచారకమిటీసభ్యులు రామాల శింగారెడ్డి, మండల కన్వీనర్ పోతురాజు, జేసీఎస్ కన్వీనర్ ధనకోటేశ్వరరావు అన్నారు.మండల పరిధిలోని వీరేపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌ది అన్నారు. కుల, మత పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. ముందుగా గ్రామ సచివాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీడీఓ చెంచమ్మ ఆవిష్కరించారు. సర్పంచ్ కాకర్లపూడి వెంకట సుధారాణి, ఉప సర్పంచ్ మాల్యాద్రి, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల సంక్షేమం, రాష్ట్ర ప్రగతి సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పిచ్చపాటి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని వీఆర్‌కోటలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. సచివాలయం వద్ద సర్పంచ్ సవలం కొండమ్మ, ఎంపీటీసీ వంకాయలపాటి సుబ్బమ్మలతో కలిసి సంక్షేమ పథకాల డిస్‌ప్లేని ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ శేషుబాబు, జేసీఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి, సర్పంచ్ దామా సీతారామయ్య, మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, యువజన నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు, నాయకులు పంగా చెన్నపనాయుడు, మన్నం శ్రీను, సవలం మల్లికార్జున, వంకాయలపాటి శ్రీనివాసులు, కొణిదెన మాల్యాద్రి, అల్లం రాజేష్, చెరుకూరి వీరరాఘవులు, పాటిబండ్ల మహేష్‌బాబు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రదర్శనా బోర్డును మండలంలోని పాలూరు-దొండపాడు సచివాలయం వద్ద వైఎస్ ఎంపీపీ చలంచర్ల సుజాత, శ్రీరంగరాజపురం కె.రాఘవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి చెందాలంటే ఒక జగన్‌మోహన్ రెడ్డితో సాధ్యమవుతుందన్నారు. సంక్షేమ బ్రోచర్లను అందజేశారు. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి పలువురి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఎంపీపీ ప్రతినిధిఇంటూరి మాధవరావు, జెడ్పీటీసీ ప్రతినిధి తొట్టెంపూడి శ్రీనివాసులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కందుకూరు: పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే భవిష్యత్‌లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగాల్సిన అవసరం ఉందని జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్ అన్నారు. పట్టణంలోని పట్టణంలోని గుర్రంవారిపాలెం సచివాలయం వద్ద గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల వల్ల జరిగిన మేలు తెలిపే సంక్షేమ బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ భూ హక్కు పేరుతో పేద ప్రజలకు భూములపై సర్వహక్కులు కల్పించడం జరిగిందని, పట్టణంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతుందని వివరించారు. అనంతరం సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల వల్ల జరిగిన మేలును వివరించారు. వక్ఫ్‌బోర్డు మెంబర్ సంధాని, కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పాశం కుమారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్‌బాబు, యువజన కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



తూర్పు కట్టకిందపల్లెలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



కూటాగుండ్లలో సంక్షేమ పథకాలు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి



కలికవాయలో సంక్షేమ లబ్ధి పట్టికను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ వెంకటరత్నం



విప్పగుంటలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న నాయకులు



గుడిపాటిపల్లిలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు



కందుకూరులో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న నాయకులు

నిల్వ సామర్థ్యం పెంచితే అద్భుత లాభాలు

- ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట

ఉలవపాడు: పంటకు నిల్వ సామర్థ్యం పెంచితే రైతులకు అద్భుత లాభాలు ఉంటాయని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన మామిడి రైతుల ఉత్పత్తిదారుల కంపెనీని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఒక్క రోజు కూడా పంటను కాపాడుకోలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీని వల్ల మార్కెట్ ధర తగ్గుతుందని తెలిపారు. రైతులకు స్థిరమైన ప్రక్రియ ఏర్పాటు జరిగి నిల్వ సామర్థ్యం పెంచితే మంచి రేటు పలుకుతుందని తెలిపారు. మార్కెట్ విలువ రైతుకు పరిచయం కావడం లేదన్నారు. ఈ మార్కెట్ వ్యవస్థను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ముందుకు తీసుకువచ్చినా రైతులకు దరి చేరలేదన్నారు. ఇక్కడ కేజీ రూ.150 ఉన్న డ్రాగన్‌ఫ్రూట్ విదేశాలలో 1600 అమ్ముతున్నారని తెలిపారు. అన్ని రకాల మార్కెట్లను రైతులకు పరిచయం చేయాలన్నారు. ఈ రైతులకు దళారీ వ్యవస్థ లేకుండా గిట్టుబాటు ధర చూపించి, కష్ట పరిస్థితులలో నిల్వ చేసుకునే పరిస్థితి ఉంటేనే వీటికి మనుగడ ఉంటుందన్నారు. చిరు వ్యాపారుల కారణంగా ప్రభుత్వం వీరేపల్లిలో ఏర్పాటు చేసిన సెంటర్ కూడా శిథిలావస్థకు చేరిందన్నారు. రైతులు సాంద్రత పెంచి మొక్కలు వేయవద్దని తెలిపారు. రైతులకు, భూమికి అవినాభావ సంబంధం ఉందని, భూమిని కాపాడుకోవాలన్నారు. ఈ కలెక్షన్ సెంటర్ నిర్మాణానికి రూ.27 లక్షలు ఖర్చు కాగా అందులో రూ.21 లక్షలు సబ్సిడీ వచ్చిందని పేర్కొన్నారు.

ఉలవపాడు బ్రాండ్‌ను దెబ్బతీయొద్దు

ఉలవపాడు మామిడికి ప్రత్యేకరుచి అని, దీనికి విదేశాల్లో పేరుందన్నారు. కానీ దళారీ వ్యవస్థ కారణంగా నూజివీడు కాయలు ముందే తీసుకువచ్చి హైవేపై ఏర్పాటు చేసి ఉలవపాడు బ్రాండ్‌ను దెబ్బతీస్తున్నారని, దీన్ని నివారించకపోవడం రైతాంగానికి శాపమన్నారు. నూజివీడు కాయ ఉలవపాడు రుచికి ఏమాత్రం సాటిరాదన్నారు. ఈ వ్యాపారులు చేస్తున్న పనుల కారణంగా ఉలవపాడు బ్రాండ్‌కి ఇమేజ్ పోతుందన్నారు. దీన్ని అందరూ కలసి కాపాడాలని తెలిపారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో గిట్టుబాటు ధర అందించాలని, ఈ సెంటర్ ను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఉద్యాన శాఖ పీడీ శ్రీనివాసులు మాట్లాడుతూ 502మంది సభ్యులు ఉన్న ఈ సంఘం తొలి రైతుకు ఎంత మేలు జరిగింతో చివరి 502వ రైతుకు కూడా అవే మేలు జరిగేలా ఉండాలన్నారు.

కరేడులో భవనాల ప్రారంభోత్సవం...

మండల పరిధిలోని కరేడులో నూతనంగా నిర్మించిన రెండవ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్లను ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చెంచమ్మ, జెడ్పీటీసీ చేవూరి అరుణ, మండలకోఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాషా, ఎఫ్‌పీఓ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, ఉద్యాన శాఖాధికారి జ్యోతి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కులగణన సర్వే పక్కాగా నిర్వహించాలి



హనుమంతునిపాడులో మాట్లాడుతున్న ఎంపీపీ గాయం సావిత్రి

హనుమంతునిపాడు: కుల గణన సర్వే పక్కాగా నిర్వహించాలని ఎంపీపీ గాయం సావిత్రి, ఎంపీడీఓ కె.లలిత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కులగణనపై జరిగిన అవగాహన సమావేశంలో ఎంపీపీ గాయం సావిత్రి ముఖ్య అతిథిగా మాట్లాడారు. సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమానితో మాట్లాడి వివరాలు తెలుసుకోవాలన్నారు. సర్వే నిర్వహణకు గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కుల సంఘాల నాయకులు సహకరించాలన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ కె.లలిత, ఏఓ క్రిష్ణారావు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, సర్పంచ్‌ల సంఘ మండల అధ్యక్షుడు సానికొమ్ము, మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: మండలంలో కులగణన పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. స్థానిక 1వ సచివాలయం, మండలంలోని వగ్గపల్లె సచివాలయంలో గురువారం కులగణనపై సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఈ నెల 27 తేదీ నుంచి విధిగా క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి పారదర్శకంగా వివరాలు నమోదు చేయాలన్నారు. ఈఓపీఆర్‌డీ కేఎల్.శ్రీనివాసరావు, పీఎస్ వి.బ్రహ్మానందరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య- పరిష్కారం కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక పదో వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం లభిస్తోందన్నారు. ఇంట్లో నుంచి వచ్చే చెత్త చెదారాన్ని రోడ్లపై, కాలువల్లో వేయకుండా చెత్త రిక్షాల్లో వేయాలని, లేదా మున్సిపల్ కార్మికులకు అందచేయాలన్నారు. అపరిశుభ్రతతో రోగాలు వచ్చే ప్రమాదం ఉందని పలు సూచనలు చేశారు. స్థానికులు పలు సమస్యలను చైర్మన్ గఫార్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి మురళీకృష్ణా, మాజీ వార్డు సభ్యుడు సయ్యద్ నాయబ్ రసూల్, కేతన బోయిన పెద్దన్న, ఎల్‌ఐసీ నారాయణ, శానిటరీ సెక్రటరీ నాగలక్ష్మి, వలంటీర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ మహాసభను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రజక సంఘ నాయకులు

కనిగిరి రూరల్: గుంటూరులోని నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా ఉన్న ఏపీ రజక సంఘాల ఐక్యవేదిక కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 26న ఆదివారం జరిగే రజకుల ఆత్మగౌరవ మహాసభను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా వాషర్ మ్యాన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు దేపూరి వెంకటేశ్వర్లు, కనిగిరి ప్రాంతీయ రజక సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఉప్పలపాటి కొండయ్య పిలుపునిచ్చారు. స్థానిక మాచర్ల వెంగయ్య రజక భవనం వద్ద గురువారం ఆత్మగౌరవ మహాసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని రజకులంతా ఆత్మగౌరవ సభకు తరలిరావాలన్నారు. రజకుల న్యాయపరమైన సమస్యలను, హక్కులు సాధించుకునేందుకు అందరూ ఐక్యతా చాటాలని పిలుపునిచ్చారు. రజక సంక్షేమ సంఘ నాయకులు చీమలదిన్నె చిన వెంగయ్య, బొప్పరాజు సుబ్బారావు, కొత్తకోట వెంకటేశ్వర్లు, భీమవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలి

సీఎస్‌పురం (పామూరు): సమ్మెటివ్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, విద్యాలయం ఎస్ఓ షేక్. రేష్మకు సూచించారు. స్థానిక కేజీబీవీ విద్యాలయాన్ని గురువారం వారు ఆకస్మికక తనిఖీచేశారు. ఈసందర్భంగా వారు సమ్మెటివ్ పరీక్షలకు సంబంధించి సిలబస్ పూర్తిపై ఎస్ఓ, ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థుల నోట్‌బుక్స్ పరిశీలించడంతో పాటు డిజిటల్ విద్యలో భాగంగా బైజ్యూస్ ట్యాబ్‌ల వినియోగాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల లెసన్‌ప్లాన్, టీచర్స్ డైరీలు పరిశీలించి ఉపాధ్యాయులు నూతన పోకడలు అందిపుచ్చుకుని విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

సింగరాయకొండలో 37.2 మి.మీ వర్షపాతం



టంగుటూరు పోతుల చెంచయ్య కాలనీలో జలమయమైన రోడ్లు

సింగరాయకొండ: ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో మండలంలో గురువారం 37.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు పొలాలు దుక్కులు దున్నుకుంటున్నారు. ఈ వర్షం వరి సాగుకు ఎంతో అనుకూలమని ఏఓ సుధాకర్ తెలిపారు. వాస్తవానికి వర్షాలు కురవడం ఆలస్యం కావడంతో అధికారులు మెట్ట పైర్లు వేసుకోవాలని సూచించగా మండలంలోని ఊళ్లపాలెం, బింగినపల్లి ప్రాంతాల రైతులు సుమారు 1,200 ఎకరాల్లో జొన్న విత్తనాలు చల్లారు. ఒక్కసారిగా వర్షాలు కురవడంతో జొన్న విత్తనాలు పనికిరాకుండా పోయాయి.

టంగుటూరులో మోస్తరు వర్షం

టంగుటూరు: టంగుటూరు మండలంలో రెండు రోజులుగా మోస్తరు వర్షం కురిసింది. తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న పోతుల చెంచయ్య వెస్టు కాలనీలో ఇళ్లలోకి వర్షం నీరు చేరాయి. పొగాకు, శనగ, మినుము పంటలు సాగు చేసుకోవడానికి ఈ వర్షం అనుకూలంగా ఉంటుందని, ఇప్పటికే నాటిన వాటికి మంచిదని ఏఓ స్వర్ణలత తెలిపారు. మండలంలో గురువారం 20 మి.మీ వర్షపాతం వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

గడువు పెంపు హర్షణీయం



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతాజీ సుబ్బారెడ్డి

కనిగిరి రూరల్: ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు గడువు 3 నుంచి 8 ఏళ్లకు పెంచుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జీఓ నంబర్ 90ను అమలు చేయడం హర్షణీయమని ఏపీ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) రాష్ట్ర నాయకుడు నేతాజీ సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జీఓ అమలు చేసిన ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డికి, కృషి చేసిన విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు లబ్ధి జరిగేలా జీఓ 90 అమలు చేయాలని ప్రతిపాదించిన ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కల్పలత కొనియాడారు. ఈ జీఓతో రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో అపుస్మా నాయకులు రాగుంటయ్య, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌కే షరీఫ్, రఫీ, కృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ నాయకులు నేతాజీ సుబ్బారెడ్డిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

శివాలయానికి సౌండ్ సిస్టం బహూకరణ

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో వెలసిన మల్లేశ్వరస్వామి దేవస్థానానికి ఆర్ఎంపీకొణిదెల చెన్నారావు సౌండ్ సిస్టమ్ అందించారు.